بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 19.04.2024 (Telugu)**

# ఉహద్ యుద్ధం, హమ్రాఉల్ అసద్ యుద్ధం ఆదారంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర విశ్వాసభరిత ప్రస్తావన, మధ్య తూర్పు ప్రాంతంలో క్షీణిస్తున్న పరిస్థితి దృష్ట్యా దుఆలకు పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 19.04.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. ఉహద్ యుద్ధ సంఘటనల ప్రస్తావనలో మరికొన్ని సంఘటనలున్నాయి. వాటి ద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం లోని అందమైన కోణాలు తెలుస్తాయి. హ్రజత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు తఆలా అన్‌హుమా ఇట్లు ఉల్లేఖించారు. వారి తండ్రి హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ (రజి) మృతి చెందినప్పుడు వారిపై ఋణం ఉండెను. ఋణదాతలు ఋణంలో కొంచెం తగ్గుదల చేయాలని మీరు నచ్చచెప్పండని నేను పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కోరాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఋణదాతలతో ఈ కోరికను వెల్లఢించారు. కాని వారు తగ్గించలేదు. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇట్లనిరి. నువ్వు వెళ్లి నీ ఖర్జూరముల రకాలను విడి విడిగా కుప్పలు పోసి నాకు సందేశం పంపుము. కావున అప్పుడు నేను అలాగే చేశాను. అనంతరం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు సందేశం పంపాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం చేరుకున్న తర్వాత ఆ ఖర్భూరపు కుప్పల మీద లేదా కుప్పల మధ్య కూర్చున్నారు. ఇక వీరికి కొలిచి ఇవ్వమని నాకు చెప్పారు. అనంతరం నేను వారికి కొలిచి ఇచ్చాను. చివరికి వారికి చెల్లించాల్సిన మొత్తం చెల్లించాను. అయినను నా ఖర్జూరములు మిగిలినవి. వాస్తవానికి నా ఖర్జూరములు ఏ మాత్రం తగ్గినట్లు నాకు కనిపించలేదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హ్రజత్ సాద్ బిన్ మఆజ్ వృద్ధ, బలహీనమైన తల్లి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానంలో మదీనా నుండి బయలు దేరిరి. దీని కొన్ని వివరాలు గత ఖుత్బాలో నేను ప్రస్తావించాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ సవారీని ఆపి ఆమె కుమారుడు అమరుడైనందుకు విచారం వ్యక్తం చేశారు. ఆ వివారలను వెల్లడించిన తర్వాత హ్రజత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లు తెలిపిరి. ఈ సంఘటనల గురించి ఆలోచించండి. చూడండి! ఎవరికైనా ఏదేని బాధ కలిగినప్పుడు అతనితో వారు సల్లల్లాహు అలైహి వసల్లం

ఎంతగా సానుభూతి చూపించేవారో! అనంతరం ఆ వృద్ధురాలితో వారు స.అ.స. ఇట్లనిరి. నువ్వు కూడ ఆనందించుము, ఎవరి బంధవులు ఈ యుద్ధంలో అమరులైనారో వారికి కూడ శుభవార్త అందించుము. అమరులైన వారందరిని అల్లాహ్ తఆలా స్వరంగలో ఒక చోట చేర్చాడు. వారందరు ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! మా కుటుంబ సభ్యులను మంచిగా ఆదుకొనుము! అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం కూడ స్వయంగా ఇట్లు దుఆ చేశారు. ఓ అల్లాహ్! ఉహద్‌లో అమరులైన వారి కుటుంబ సభ్యులను మంచిగా చూసుకొనుము.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లు తెలిపిరి. వారు స.అ.స. స్వయంగా గాయపడిరి, వారి సమీప బంధువులు అమరులైరి. వారి స.అ.స. ప్రియమైన అనుచరులు అమరులైరి. అయినను మదీనాలో ప్రవేశించకముందే వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధంగా మదీనా వాసులను ఉత్సాహపరిచిరో, వారి పట్ల ఎలా సానుభూతి ప్రకటించిరో తెలుస్తుంది. వారు స.అ.స. అడుగడుగున మదీనావాసులకు ధైర్యం కల్పిస్తుండిరి. వారికి తమ బాధ గురించి ఏ మాత్రం పట్టింపు లేకుండెను. ఇన్ని బాధలు, దుఃఖములు, ఇంతటి ఆపద సమయంలో ఇతరులతో సానుభూతి తెలిపే వ్యక్తి వారు స.అ.స. తప్ప మరెవరు లేకుండిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. ఈ యుద్ధంలో కూడ ఏ విధంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ధైర్యం, గొప్ప ప్రవర్తనల ఉదాహరణను చూపినారో, ప్రజలతో ఎంతటి సానుభూతి చూపుతు ఉత్సాహ పరిచినారో తెలుస్తుంది. వారి సద్గుణములు ఎంతటి ఉన్నత స్థాయికి చేరి ఉండెనో ఈ యుద్ధంతో తెలుస్తుంది. ఈ యుద్ధంలో అనుచరుల సాటిలేని త్యాగాలు కూడ తెలుస్తాయి. యుద్ధం ముగిసిన తర్వాత వారు స.అ.స. మదీనాకు తిరిగి వస్తుండగా, వారు స.అ.స. అమరులైనారని విన్న మదీనా మహిళలు తీవ్ర ఆందోళనకు గురై తట్టుకోలేక పోతుండిరి. ఇప్పుడు వారి స.అ.స. వస్తున్న విషయం తెలుసుకొని వారికి స్వాగతం పలుకుటకు మదీనా నుండి కొంత దూరం వరకు చేరుకొనిరి. వారిలో వారి మరదలు హజ్రత్ హమ్నా బిన్తె జహ్‌ష్ (రజి) కూడ ఉండిరి. ఆమె హజ్రత్ ముస్‌అబ్ బిన్ ఉమైర్ (రజి) భార్య. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వరుసగా హజ్రత్ హమ్నా (రజి)కు ఆమె మామయ్య హజ్రత్ హంజ (రజి), ఆమె సోదరుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ (రజి) అమరులైన విషయం తెలుపగా ఆమె ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్ అని చదివి, వారి ఉన్నత స్థాయి కొరకు దుఆ చేసిరి. కాని ఆమె భర్త హజ్రత్ ముస్‌అబ్ బిన్ ఉమైర్ (రజి) అమరులైన విషయం వినగానే ఆమె కండ్ల నుండి కన్నీరు ప్రవహించెను. ఆమె ఇట్లనిరి. ఎంతో విచారం! ఈ దృశ్యంను చూసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. చూండండి! స్త్రీకి తన భర్త పట్ల ఎంత దగ్గరి అనుబంధముంటుంది. వారు స.అ.స. ఇట్లనిరి. ఇటువంటి సందర్భంలో స్త్రీ తన సమీప బంధువులను, రక్త సంబంధీకులను మరచిపోతుంది. కాని తనను ప్రేమించే భర్త గుర్తుండి పోతాడు. అనంతరం వారు స.అ.స. హమ్నాను ఇట్లడిగిరి. నువ్వు నీ భర్త మరణ వార్త విని ఎంతో విచారం! అని ఎందుకన్నావు? ఆమె ఇట్లు వేడుకొనెను. ఓ దైవ

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! నాకు అతని కుమారులు గుర్తుకు వచ్చెను. వారిని ఎవరు పోషిస్తారు. వారు స.అ.స. ఇట్లనిరి. నీ భర్త కంటే మంచిగా నిన్ను చూసుకునే వ్యక్తిని పుట్టించాలని నేను అల్లాహ్ తఆలాతో దుఆ చేస్తున్నాను. కావున ఈ దుఆ ఫలితంగా హ్రజత్ హమ్న (రజి) వివాహం హ్రజత్ తల్హా (రజి)తో జరిగినది. వారికి ముహమ్మద్ బిన్ తల్హా జన్మించెను. హ్రజత్ తల్హా తన స్వంత కుమారుని కంటే ఎక్కువ హ్రజత్ హమ్న (రజి) మొదటి భర్తతో కలిగిన కుమారులను ఆదరించేవారని చరిత్రలో ప్రస్తావన గలదు. ఇతరుల పిల్లలను ఇంత ప్రేమాను రాగాలతో పోషించేవ్యక్తి తల్హా తప్ప మరెవరు లేరని ప్రజలు చెప్పుకునేవారు.

ఇదే సంఘటనను తెలుపుతు హ్రజత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. “ఒక స్త్రీకి తనను ప్రేమించే భర్తతో ఎంతో ప్రగాఢ సంబంధ ఉంటుంది.” ఈ వాక్యంతో వారి స.అ.స. అసలు ఉద్దేశం ఏమనగా భర్తలు భార్యలతో మంచిగా వ్యవహరించవలెను. చిన్న చిన్న విషయాల లో వారిని కొట్టకూడదు, దండించకూడదు. ఆ భార్యలు తమ బంధుమిత్రులకు దూరమై వచ్చి వీరి దగ్గర ఉంటున్నప్పుడు వారిని గౌరవించుట భర్తల కర్తవ్యం. మాట మాటకు చీదరించుకో కూడదు. హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. ప్రతి విషయంలో ఒక గుణపాఠం ఉంటుంది. మనిషి శ్రద్ధగా విని, ఆలోచించినప్పుడు తెలుస్తుంది. అనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశం కేవలం ఆ వ్యక్తికి కాక సామాన్యంగా ప్రతి ఒక్కరికి వర్తిస్తుంది.

హ్రజత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. వారు స.అ.స. మదీనాలో ప్రవేశించినప్పుడు ఎవరి బంధువులు యుద్ధంలో అమరులైనారో ఆ స్త్రీలకు ఆయా వార్తలు అందినందున రోధించడం మొదలు పెట్టిరి. వారు స.అ.స. స్త్రీలు ఏడుస్తున్నట్లు విన్నప్పుడు ముస్లింల బాధల గురించి వారికి కలత కలిగినందున వారి కండ్లు కన్నీటితో నిండిపోయినవి. వారు స.అ.స. ఇట్లనిరి. మా చిన్నాన్న, స్థన్య సోదరుడు హంజ (రజి) కూడ అమరుడైనాడు. కాని వారి గురించి ఎవరు ఏడ్చేవారే లేరా? ఇది విన్న అనుచరులు (రజి) వారి స.అ.స. మనోభావాలను, ఆశయాలను పూర్తి చేయాలని కుతూహలం కలిగినవారైనందున వారు తమ గృహాల వైపు పరుగెత్తుకొని తమ స్త్రీలతో ఇట్లనిరి. మీ బంధువుల గురించి రోధించడం ఆపి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి చేరుకొని హంజ (రజి) గురించి ఏడ్వండి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అలసటకు గురైనందున వారు స.అ.స. విశ్రాంతికి ఉపక్రమించిరి. రాత్రి మూడవ వంతు గడిచిన తర్వాత హ్రజత్ బిలాల్ (రజి) వారిని ఇషా నమాజ్ కొరకు నిద్ర లేపిరి. వారు స.అ.స. నిద్ర నుండి లేవగా అప్పుడు స్త్రీలు వారి ఇంటి వద్ద హ్రజత్ హంజ గురించి ఇంకా రోధిస్తుండిరి. వారు స.అ.స. ఇట్లనిరి. ఇదేమి జరగుతుంది? మదీనా స్త్రీలు హ్రజత్ హంజ (రజి) గురించి ఏడుస్తున్నారని తెలుపబడెను. వారు స.అ.స. ఇట్లనిరి. అల్లహ్ తఆలా మదీనా స్త్రీలను కరుణించుగాక! వారు నా పట్ల సానుభూతిని వ్యక్తపరచినారు. అనంతరం ఇట్లనిరి. అన్సార్‌కు నాతో చాలా ప్రేమ ఉందని నాకు ఇంతకు ముందే తెలుసు. ఇంకా ఇట్లనిరి. మృతనిపై ఈ విధంగా ఏడ్వడం అల్లాహ్ తఆలాకు ఇష్టం లేదు. హ్రజత్ హంజ (రజి)

మరణం పట్ల ఎవరు ఏడ్వడం లేదని వారు స.అ.స. సూచించినప్పుడు కూడ వారి పట్ల సానుభూతితో చెప్పిరి. రోధిస్తున్న వారిని నివారించినప్పుడు కూడ స్త్రీల సానుభూతియే వారి దృష్టిలో ఉండెను. వారు స.అ.స. నిలువరించి, వారికి కృతజ్ఞతలు కూడ తెలిపిరి. ఇంతటి సున్నితమైన సంఘటనలో వారు స.అ.స. అవలంభించిన పద్ధతి ఎంతో ఆదర్శవంతగా ఉన్నట్లు మనకు కనిపిస్తుంది.

ఉహద్ యుద్ధ సంఘటనల తర్వాత హమ్రాఉల్ అసద్ యుద్ధం షవ్వాల్ హి॥జ్రీ 3వ సం॥లో జరిగినది. వాస్తవానికి ఇది ఉహద్ యుద్ధంనకు సంబంధించినదే. దీని ద్వారా వెలువడిన ఫలితాల దృష్ట్యా ఉహద్ యుద్ధంలో ముస్లింలకు విజయం లభించిందని అంటారు.

మరిన్ని వివరాలు తర్వాత తెలుపబడును. ఇన్‌షాఅల్లాహ్. రెండవ విషయం ఏమనగా సాధారణంగా నేను దుఆ కొరకు పిలుపునిస్తుంటాను. దుఆలు చేస్తూనే ఉండండి. ప్రమాదమున్నట్లే ఈరాన్ మీద ఇజ్రాయిల్ దాడి చేసింది. అందరికి తెలిసిన విషయమే. దీని వలన పరిస్థితులు మరిన్ని క్షీణిస్తాయి. ప్రపంచ యుద్ధంను మరింత విస్తరింప జేస్తున్న ఈ ప్రపంచ నాయకులకు అల్లాహ్ తఆలా సద్బుద్ధి ప్రసాదించుగాక! ముస్లిం సమాజంనకు కూడ తెలివి తేటలు ప్రసాదించు గాక! వారందరు ఏకమై సరియైన పద్ధతిలో ఎదురించుటకు, మంచి ప్రణాళికను అవలంభించు టకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

చివరలో హుజూరె అన్వర్ కొద్ది రోజుల క్రితం మృతి చెందిన ఇద్దరు వ్యక్తులు అనగా గౌ॥ మౌలానా గులాం అహ్మద్ నసీమ్ మురబ్బి సిల్సిల గారి (ప్రస్తుత నివాసం అమెరికా) మరియు గౌ॥ ఇహ్సానుల్లాహ్ జఫర్ మాజీ అమీర్ అమెరికా జమాఅత్ గారి సద్గుణాలు, సేవలను వివరించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని కూడ ప్రకటించిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*